సోమవారం 13 జనవరి 2025

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

పాలనకు ఎలక్షన్ కోడ్

ఆటంకం అనడం తప్పు

- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు!
- ఎన్నికల కోడ్‌ను తప్పుపట్టడం సరికాదన్న ఎన్నికల సంఘం
- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు జరుగుతాయని వెల్లడి
- 2023 మార్చిలోనే లా కమిషన్‌కు తెలిపిన ఈసీ

తెలంగాణ ప్రపంచంతో

పోటీ పడాలి

- పార్టీతో సంబంధం లేదు
- ఎవరి సలహాలనైనా స్వీకరిస్తా
- సీఎం రేవంత్ రెడ్డి
- మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన రేవంత్
- తనకు ఎలాంటి భేషజాలు లేవు
- త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయి
- విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలి

హైదరాబాద్

మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని, ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని సభలో ప్రసంగిస్తూ చెప్పారు. విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. "విపక్ష నేతలైనా అవసరం ఉన్నచోట వారి అనుభవాన్ని వినియోగించుకుంటాం. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణాల విషయాలపై కేంద్రం సహకరించాలని ప్రధానమంత్రి మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి త్వరగా పరిపూర్ణమవుతుంది. - మిగతా3లో

ట్రంప్ ప్రమాణస్వీకారానికి

ఎస్.జైశంకర్

- డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరఫున హాజరవుతున్నారు
- అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి
- ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు.

రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం

నట్టేట ముంచింది

- రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా ఒక్కరైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా?
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నది
- కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే అని నిలదీయాలని ప్రజలకు పిలుపు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్

రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని.. కానీ గ్రామాలకు వస్తే కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీస్తున్నారని తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నిలబెట్టుకుందా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నదని హరీశ్‌రావు తెలిపారు. - మిగతా3లో

టాఫీలు, క్యాండీల అమ్మకాలను దెబ్బకొట్టిన యూపీఐ లావాదేవీలు

కొత్త ఆవిష్కరణలు పాత తరం వస్తువుల తయారీని దెబ్బతీస్తుంటాయి. ఇది వ్యాపారంలో అందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణకు ఎల్‌సీడీ ఎల్‌ఈడీ ఫ్లాట్ ప్యానెళ్ల ఆవిష్కరణ తర్వాత పాత డబ్బా టీవీలు అటకెక్కాయి. టేప్ రికార్డర్లను సీడీ, డీవీడీ ప్లేయర్లు దెబ్బకొట్టగా, స్మార్ట్ ఫోన్లు సీడీ ప్లేయర్లతో పాటు అనేక పరికరాలను దెబ్బకొట్టాయి. కాలక్రమంలో ఇది సహజం. అయితే నగదు చెల్లింపుల విషయంలో వచ్చిన ఓ ఆవిష్కరణ ఓ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టింది. అదే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నగదు చెల్లింపుల విషయంలో భారత్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందుతోంది. ఆ విషయం పక్కనపెడితే.. యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాక టాఫీలు, క్యాండీలు, చిన్న చిన్న చాక్లెట్ల వ్యాపారం దారుణంగా దెబ్బతిన్నది. అదెలా అంటే!

కిరాణా షాపులు, పాన్ డబ్బాలు, కూల్ డ్రింక్ స్టాళ్లు, హొటళ్లు, రెస్టారెంట్లు సహా సూపర్ మార్కెట్లలో ఏవైనా వస్తువులు తీసుకున్నప్పుడు నగదు రూపంలో వాటి ధరకు సరిపడా చెల్లించే అవకాశం ఉండదు. ఉదాహరణకు ఏదైనా వస్తువు ధర రూ. 296 అయితే మనం రూ. 300కు సరిపడా నోట్లను దుకాణదారుడికి ఇస్తుంటాం. ఆ వ్యాపారి మిగిలిన రూ. 4కు చిల్లర ఉంటే ఇస్తాడు. లేదంటే "చిల్లర లేదు – టాఫీ లేదా క్యాండీ తీసుకోండి" అంటూ ఒక్కొక్కటి ఒక రూపాయి విలువ కల్గిన 4 టాఫీలను చేతిలో పెట్టేవారు. చిల్లర ఉన్నా సరే.. వ్యాపారులు వీటిని కస్టమర్లకు అంటగట్టేవారు. తద్వారా వీటి అమ్మకాల ద్వారా కూడా వారికి లాభం వచ్చేది.

ఇటు కస్టమర్లు సైతం "సర్లే.. చిల్లర లేదు కదా" అనుకుంటూ వాటిని తీసుకుని జేబులో వేసుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా చిల్లర నాణేలకు బదులుగా టాఫీలను ఇవ్వడం చూడ్డానికి చిన్నదిగా కనిపించినా వేల కోట్ల మొత్తంలో వ్యాపారం సాగేది. ఒక దుకాణంలో రోజు మొత్తంలో వందల నుంచి వేల రూపాయల విలువైన టాఫీలు, క్యాండీలు ఇలా అమ్మడుపోతుండేవి. కానీ ఇదంతా గతం. ఎందుకంటే ఇప్పుడు భారతదేశంలో నగదు లావాదేవీల స్థానాన్ని డిజిటల్ లావాదేవీలు ఆక్రమించాయి. అవే ఇప్పుడు టాఫీ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టాయి.

ఎందుకంటే.. యూపీఐ విధానం ద్వారా బిల్లు ఎంతైతే అంతే మొత్తంలో చెల్లించే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే పైసాతో సహా కచ్చితమైన మొత్తంలో యూపీఏ ద్వారా పేమెంట్ చేయవచ్చు. దీంతో చిల్లర లేదు అని సాకు చూపుతూ టాఫీలను, క్యాండీలను అవసరం లేకున్నా అంటగట్టే పరిస్థితి లేకపోయింది.

బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలు

ఒకప్పుడు భారత్ వంటి దేశంలో డిజిటల్ లావాదేవీలు సాధ్యమా అని కాంగ్రెస్ పార్టీకి చెందిన పి. చిదంబరం వంటి నేతలు హేళన చేశారు. "కూరగాయలు అమ్ముకునే వ్యక్తులు 'పాయింట్ ఆఫ్ సేల్' మెషీన్లను పెట్టుకుని కూర్చుంటారా?.. ఒకవేళ కూర్చొన్నా వారికి ఇంటర్నెట్ సదుపాయం ఉంటుందా? పెద్దగా చదువుకోనివారు ఇలాంటి లావాదేవీలు చేయగలరా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కానీ 5జీ ఇంటర్నెట్ సదుపాయం, స్మార్ట్ ఫోన్ల వాడకం పెరగడమే కాదు.. వాటితో పాటు డిజిటల్ లావాదేవీలు నానాటికీ పెరిగాయి. అందులోనూ యూపీఐ విధానం ప్రపంచంలోనే సరికొత్త చరిత్రను సృష్టించింది. కూరగాయలు అమ్మేవారే కాదు, చెప్పులు కుట్టేవారు.. చివరకు భిక్షాటన చేసేవారు సైతం %ు=% కోడ్ చూపిస్తూ డిజిటల్ పేమెంట్లను స్వీకరిస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం గత నెల (డిసెంబర్, 2024)లో జరిగిన యూపీఐ లావాదేవీలు సంఖ్య 16.73 బిలియన్లు. అంతకు ముందు నెల 15.28 బిలియన్ల యూపీఐ ట్రాన్సాక్షన్లు జరిగాయి.

ఓ అంచనా ప్రకారం దేశవ్యాప్తంగా 13 మిలియన్ల కిరాణా దుకాణాలు ఉన్నాయి. ఇన్ని దుకాణాల్లో ఇదివరకటిలా నగదు లావాదేవీలు జరిగినప్పుడు అమ్మడుపోయే టాఫీలు, క్యాండీలు ఇప్పుడు దాదాపు లేకుండా పోయాయి. ఎవరైనా పిల్లలు వాటిని కోరుకుని కొనుక్కుంటే తప్ప టాఫీలు, క్యాండీలు అమ్ముడుపోవడం లేదు. యూపీఐ రాకముందు టాఫీలు, క్యాండీలు తయారు చేసే బడా కంపెనీలు మార్స్, నెస్లే, పార్లే, ఏడాదికేడాది తమ వ్యాపారంలో వృద్ధిని చూశాయి. కానీ ఇప్పుడు ఏడాదికేడాది ఆ వృద్ధి తిరోగమనంలోనే కనిపిస్తోంది. దీనంతటికీ కారణం యూపీఐ. నగదు రహిత లావాదేవీల్లో యూపీఐ వాటా కూడా ప్రతియేటా పెరుగుతోంది. 2022-23 ఏడాదిలో నగదు రహిత (డిజిటల్) రిటెయిల్ లావాదేవీల్లో యూపీఐ వాటా 73.17 శాతం. యూపీఐ కాకుండా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిపే డిజిటల్ చెల్లింపుల్లోనూ కచ్చితమైన మొత్తాన్ని చెల్లించే అవకాశం ఎలాగూ ఉంటుంది. మొత్తంగా డిజిటల్ పేమెంట్ విధానం టాఫీ, క్యాండీ పరిశ్రమను దారుణంగా దెబ్బతీస్తోంది.

ట్రంప్ ప్రమాణస్వీకారానికి ఎస్.జైశంకర్

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20 ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భారతదేశం తరపున కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అమెరికా కొత్త పాలనాధికారులతో పాటు వివిధ దేశాల అధినేతలతో జైశంకర్ చర్చలు జరిపే అవకాశాలున్నట్టు విదేశాంగ శాఖ ఆదివారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. ట్రంప్-వాన్స్ ఇనాగరల్ కమిటీ ఆహ్వానం మేరకు 47వ దేశాధ్యక్షుడుగా డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరపున హాజరవుతున్నారని ఎంఈఏ తెలిపింది. అమెరికా

అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి. ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు. గత నవంబర్‌లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్‌పై రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ విజయం సాధించారు. అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదకగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రపంచ

ఛత్తీస్‌గడ్‌లోని భారీ ఎన్‌కౌంటర్

రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో ఆదివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ముగ్గురు నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. భద్రతా బలగాలు నక్సల్స్ ఏరివేత ఆపరేషన్‌లో ఉండగా ఇంద్రావతి నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నట్టు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందరాజ్ పి తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డులు స్పెషల్ టాస్క్ ఫోర్స్ జిల్లా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్టు చెప్పారు. ఇరువైపుల నుంచి కాల్పులు నిలిచిపోగానే ఘటనా ప్రాంతం వద్ద యూనిఫాంతో ఉన్న ముగ్గురు నక్సల్ మృతదేహాలు లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను కూడా ఘటనా స్థలి నుంచి స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు వివరించారు.

ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్ హతం

కాగా, ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జనవరి 6న నారాయణపూర్, దంతేవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో ఐదుగురు నక్సల్స్, జనవరి 9న సుక్మా జిల్లాలో ముగ్గురు నక్సల్స్ హతమయ్యారు. జనవరి 3న రాయపూర్ డివిజన్‌లోని గరియబండ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 219 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

లోయలో పడిన బస్సు.. నలుగురు మృతి, 17 మందికి గాయాలు

డెహ్రాడూన్: ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పింది. లోయలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు మరణించారు. 17 మంది గాయపడ్డారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరాఖండ్‌లోని పౌరి గర్వాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. శ్రీనగర్ ప్రాంతంలోని దహల్చోరి దగ్గర కొండ దిగువన వంద మీటర్ల దూరంలో అది బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మరణించారు. 17 మంది గాయపడ్డారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పౌరి గర్వాల్ జిల్లా అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి:జెర్కొని రాజు

ఇబ్రహీంపట్నం12(తెలంగాణగీతం) : సంక్రాంతి పండుగ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 9,11,12కాలనీకి చెందిన యువకులకు ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -2ఆదివారం చివరి రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఏమ్మెల్యే కోడిగారి రాములు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఏస్ పార్టీ యువజన విభాగ యువ నాయకులు జెర్కొని రాజు హాజరై ఇందులో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 22,222రూపాయలు అందజేసారు. ఈ సందర్భంగా జెర్కొని రాజు మాట్లాడుతూ..
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని జెర్కొని రాజు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని,పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో 12వార్డు

కౌన్సిలర్ మమత, మాజీ కౌన్సిలర్ ఆకుల సురేష్,శంకర్ నాయక్, 12వార్డు బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షులు త్రిలోక్, జలందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, సందీప్, రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకనందుడి ఆశయాలను కొనసాగించాలి

పట్నంలో బిజెవైఏం ఆధ్వర్యంలో పెద్దఏత్తున రక్తదాన శిబిరం.

ఇబ్రహీంపట్నం12(తెలంగాణగీతం) స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులుముత్యాల బాస్కర్ అన్నారు. ఆదివారం 162వ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర బిజెవైఏం అధ్యక్షులు సెవెళ్ల మహేందర్, రంగారెడ్డి జిల్లా బిజెపి, అధ్యక్షులు బొక్క నరసింహ, బిజెపి ఏస్సి మోర్చా కొప్పు బాషా హాజరై ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాడాగ్ బంగ్లాలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యాల భాస్కర్ మాట్లాడుతూ.. వివేకానందుడి ఆశయ సాధనకు వారి యొక్క స్పూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. స్వామి వివేకానంద జయంతి వర్ధంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్,రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి పొరెడ్డి అర్జున్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల భాస్కర్ , లచ్చిరెడ్డి,నాయిని సత్యనారాయణ ,నోముల దయానంద్ గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి,అధికార ప్రతినిధి దొండ రమణ రెడ్డి, టేకుల రాంరెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు బూడిద నరసింహ రెడ్డి గారు,మండల అధ్యక్షులు దండే శ్రీశైలం గారు,యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ బీజేవైఏం రాష్ట్ర,జిల్లా,మండల,మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలి

గత 10సంవత్సరాలు బిఆర్ఏస్ పార్టీ ఇలా చేస్తే తెలంగాణ లో మీ పార్టీ ఉండేది కాదు
కాంగ్రెస్ పార్టీ దాడులను ప్రోత్సహిస్తే తీవ్రపరిమానాలు ఉంటాయి:చీరాల రమేష్

ఇబ్రహీంపట్నం12(తెలంగాణగీతం) యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఏస్ పార్టీ కార్యలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలని బిఆర్ఏస్ పార్టీ మంచాలమండల అధ్యక్షలు కార్యదర్శులు చీరాలరమేష్,బహదూర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీమాజీచైర్మన్ ఏర్పుల చంద్రయ్యలు అన్నారు. 100 సంవత్సరాల చరిత్ర మాది అనే చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి గుండాలను పెంచి పొంచించడం మంచి పద్ధతి కాదన్నారు. మీ పాలనలో తెలంగాణ తిరోగమానం వైపు ప్రయాణిస్తుందని అన్నారు. తెలంగాణలో బిఆర్ఏస్ పార్టీకి ప్రజలు ప్రతిపక్ష బాధ్యత ఇచ్చారనీ ప్రజల తరుపున ప్రశ్నిస్తే కార్యాలయలపైన దాడులు. చెయ్యడం హేమనియమని అన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలని అన్నారు. ఆరెస్ట్ చేయకపోతే అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయలను ముట్టడిస్తామని అన్నారు. రాజకీయాల్లో హుందానాన్ని అలవారుచుకోవలని విమర్శలను తట్టుకొనే దైర్యం లేకుంటే పాలనా చేసే హక్కు ఉండాదని అన్నారు. పాలన రాకుంటే తప్పుకోవాలని మీ ప్రభుత్వం వైఖరితో ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని దానిని కప్పి పూచ్చుకోవడానికి దాడులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ వెంకటేష్ గౌడ్ , చిందం రఘుపతి ,రాష్ట్ర యువజన నాయకులు నూతన గంటి శేఖర్, యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు బద్రినాథ్, గంట విజయ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు జంబూల కిషన్ రెడ్డి, నారి యాదయ్య ,యండి

జానీపాష, పార్టీ మండల నాయకులు వెంకటేష్, శేఖర్ గౌడ్, భిక్షపతి, ప్రకాష్ రెడ్డి, మహేందర్ యాదవ్, చిందం జంగయ్య , విద్యార్థి విభాగం అధ్యక్షకార్యదర్శులు బొట్టు ప్రవీణ్, పైలెట్ ప్రశాంత్ యాదవ్, నాయకులు బెల్లి గోపాల్,మంకు వినోద్ కుమార్, అమర్,జంగయ్య, శంకర్, నిఖిల్ గౌడ్, శ్రీనివాస్, బైకని మహేందర్, జల్దీప్ రెడ్డి, శ్రీనివాస్ ,బర్మల వెంకటేష్, లక్ష్మణ్, రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం.. కరీంనగర్ కలెక్టరేట్‌లో రసాభాసగా ముగిసిన సమీక్షా సమావేశం

కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. రైతుల పక్షాన ప్రశ్నించినందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చ జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఆయన్ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. కాగా, బయటకు వచ్చిన అనంతరం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..

మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు, మంద జగన్నాథం మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు.
తెలంగాణ ఉద్యమ సమయంలో వారి కృషిని, పార్టీకి వారు అందించిన సేవలను కేసీఆర్ గారు గుర్తు చేసుకున్నారు.
మంద జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయిందని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు.
శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు:రాజ్ కుమార్,శివసాయి

ఇబ్రహీంపట్నం12 (తెలంగాణగీతం)

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఏస్ పార్టీ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడికి నిరసనగా ఆదివారం నిరసన కార్యక్రమం పిలుపు ఇచ్చిన సందర్బంగా.. ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో బిఆర్ఏస్వీ నాయకుల ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసి,ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు ఈ సందర్బంగా బిఆర్ఎస్వి సంయుక్త కార్యదర్శి రాష్ట్రరాజ్ కుమార్ మాట్లాడుతూ...అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని,ప్రభుత్వని ప్రశ్నిస్తే కార్యాలయలపై దాడులు జరపడం విడ్డురమన్నారు.
రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసేంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వన్ని ఎండగడుతూనే ఉంటమాని,యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల నాయకులు చేసిన దాడిని తీవ్రంగా కండిస్తున్నాం, దాడికి పాల్పడ్డవారిని అరెస్ట్ చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్యాలయంపై దాడి చేసిన వారిని ఆరెస్ట్ చేయాలి-శివ సాయి

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఏస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా కండిస్తున్నామని దాడికి పాల్పడ్డవారిని వెంటనే అరెస్ట్ చేసి బిఆర్ ఏస్ పార్టీకి క్షేమపణ చేప్పాలన్నారు. ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను వెంటనే ఆమలు చేయాలని లేనిచో రాష్ట్రంలో ఎమ్మెల్యేలను, మంత్రులను గ్రామాలల్లో తిరగనియ్యకుండా అడ్డుకుంటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఏస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బుగ్గరాములు, మాజీ ఎంపీటిసి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

క్రీడోత్సవాలను ప్రారంభించిన చైర్మన్ నిరంజాన్ రెడ్డి,కోఅప్షన్ మెంబర్ పల్లెగోపాల్ గౌడ్.

ఇబ్రహీంపట్నం12(తెలంగాణగీతం) సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదిభట్ల సీజన్-2 వాలీబాల్ టోర్నమెంట్ ను ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,కో అప్షన్ మెంబర్ పల్లె గోపాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ... క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్పూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిబట్ల మున్సిపల్ కౌన్సిలర్ కోరెకలమ్మ జంగయ్య,ఇసి శేఖర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం ప్రజలకు భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు : జైశ్రీరామ్ రెడ్డి

ఇబ్రహీంపట్నం12(తెలంగాణగీతం) ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలకు ఇబ్రహీంపట్నం ప్రజా సేవకుడు జైశ్రీరామ్ రెడ్డి భోగి,మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని,నేడు భోగ భాగ్యాలను అందించే భోగి..పండగ కొత్త కాంతులు తెచ్చే రేపటి సంక్రాంతి..కనుమ పండుగలు..అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా జై శ్రీరామ్ రెడ్డి కోరారు.

పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు? పురాణాలు ఏం చెబుతున్నాయి?

తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబురాల్లో భాగంగా మొదటి రోజు భోగి పండుగ నిర్వహిస్తారు. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలి ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది. ఈ సంప్రదాయం వెనుక ఆరోగ్యకరమైన కారణం కూడా ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు. రేగు పండ్లకు బదరీఫలాలని పేరు. శివుణ్ని ప్రసన్నం చేసుకోవడానికి నర, నారాయణులు బదరికావనంలో తపస్సు చేస్తుండగా, వారి తలల మీద దేవతలు బదరీ ఫలాలను కురిపించారట. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగి పండ్లను పోసే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు.

శ్రీశ్రీశ్రీ పణిగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు

తెలంగాణగీతం చైతన్యపురి జోన్ చైతన్యపురి డివిజన్ పణిగిరి కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ పణిగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గోదాదేవి కల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటూరి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో యాదాద్రి పూజా రులతో ఆలయం చైర్మన్ కుందూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. హైదరాబాద్ చింతపండు ట్రేడర్స్ అధ్యక్షులు, విశ్వ హిందు పరిషత్ అధ్యక్షులు చేగూరి ప్రసన్న-జస్వంత్ రావు దంపతులు కన్యాదానం చేయగా... వేద పండితుల మంత్రోచ్చరనాల మధ్య గోదా దేవి కళ్యాణం జరిగింది. స్వామివారికి 800 గ్రాముల వెండి పాదాలు చేపిస్తానని చేగూరి ప్రసన్న జస్వంత్ రావు దంపతులు తెలిపారు.కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. కార్యక్రమంలో ఆలయం కోశాధికారి మోటం మాణిక్ ప్రభు, సభ్యులు సుధాకర్ గుప్తా, శ్రీను యాదవ్, శ్రీనివాసులు, కృష్ణ మోహన్ రావు, నరేందర్ రెడ్డి, రవి కుమార్, అశోక్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

స్వామి వివేకనందుడి ఆశయాలను కొనసాగించాలి

సంస్థాన్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

వివేకానంద యువ కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకనంద జయంతి వేడుకల

తెలంగాణ గీతం సమస్త నారాయణపురం జోన్ స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుడి ఆశయ సాధనకు వారి యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. స్వామి వివేకానంద జయంతి వర్ధంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించుకుందామని అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. నిర్వహిస్తానని రాపర్తి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ దోనూరు వీరా రెడ్డి , వాయిల పెల్లి మాజీ సర్పంచ్, బచ్చునగోని దేవేందర్ యాదవ్, సర్వేల్ మాజీ సర్పంచ్, భాస్కర్ నరసింహా గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మందు గుల్ల బాలకృష్ణ , మాజీ సర్పంచ్, కొండ్రెడ్డి నరసింహ గారు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి ,టిఆర్ఎస్ జిల్లా నాయకులు, పాశం కృష్ణ యాదవ్ , తెలంగాణ బిక్షం గారు, పేర రమేష్ ,సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు

అంజయ్య ,స్ఫూర్తి కళాశాల కరెస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్, వివేకనంద యువ కేంద్ర, సీనియర్ వివేకానంద యువ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు, సురపల్లి వెంకటేశం, గొల్లూరి యాదగిరి, సీనియర్ సభ్యులు సభ్యులు, రాసల యాదయ్య సాగర్, వంగరి రఘు, బాకారం నాగరాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సురపల్లి శివాజీ, సూరపల్లి జవహర్, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు, ఉష్కాగుల గిరి గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు, జక్కర్తి బిక్షపతి, కుడాల మహేందర్ రెడ్డి, కట్కూరి వెంకటేష్ గౌడ్, చిలువేరు వెంకటేశం, వీరమల్ల ఆంజనేయులు గౌడ్. గూడూరు మంజునాథ్ రెడ్డి, గునిగంటి రాజు గౌడ్, బద్దుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి...!

భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద జయంతి గారి సందర్భంగా హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద గారు భారతదేశాన్ని జాగ్రత్తము చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్ లో యోగా వేదంత శాస్త్రములను తన ఉపన్యాసం ద్వారా, వాదన ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి వారిది. గురువుగారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మాత గురించి ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేసారు. భారతదేశన్ని ప్రేమించి, భారతదేశం మళ్లీ తన ప్రాచీన ఉన్నత్వాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద గారు వారి ఉపన్యాసాలు చూసి ముగ్ధులైన అమెరికావాసులు వారికి బ్రహ్మరథం పెట్టడం జరిగిందని, ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు పశ్చాత్య దేశాల్లోకి అడుగుపెట్టిన మొత్తం మొదటి హిందూ సన్యాసి ఆయనే వారికీ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ గారు,డివిజన్ మాజీ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప గారు,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను,ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు లక్ష్మి దాస్, మధు, బాలు , అరుణ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, విష్ణు మరియు తదితరులు పాల్గొన్నారు...

మల్లన్న క్షేత్రంలో భక్తుల సందడి

చేర్యాల, జనవరి 12 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్త జనులతో కిటకిటలాడింది. శనివారం సాయంత్రం కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ప్రైవేటు, ఆలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం ఆదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటిలో పవిత్రంగా స్నానాలు ఆచరించారు. స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు తయారు చేసి కొండ పైన ఉన్న ఎల్లమ్మ తల్లికి బొనాలు సమర్పించారు. మరి కొందరు రాతి గీరల వద్ద ప్రదక్షణలు, కొడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి తమ కోరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రామాంజనేయులు, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగల సందర్భంగా

తెలంగాణగీతం ఎల్బీనగర్ : జోన్ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగల సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డికి, చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విటల్ రెడ్డికి, డివిజన్ ప్రజలకు పార్టీ డివిజన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు షైక్ జాఫర్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు చైతన్యపూర్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం దాడి హేయమైన చర్య

తెలంగాణగీతం భువనగిరి : జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ దాడిని ఖండిస్తూ శాంతియుతంగా నిరసన తెలుపడానికి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నది ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పార్టీ ఆఫీసులపై దాడి చేయడం ఆ ప్రజాస్వామికమైన చర్య ఇలాంటి దాడులు పునరావృతం అయితే దాడికి ప్రతి దాడి బిఆర్ఎస్ పార్టీ చేయడానికి వెనుకాడదని హెచ్చరిస్తున్నాం బిఆర్ఎస్ పార్టీకి అక్రమ అరెస్టులు కేసులు కొత్త కాదని ఉద్యమ కాలంలో ఎన్నో చూశామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరి నరసింహ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి పానుగోతు పాండు రంగ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం తెలంగాణ బిక్షం బోడరాజు రాచకొండ గిరి సోమనబోయిన చందు రాసాల వెంకటేష్ చిలివేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జనగాంలో ఉల్లాసంగా ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్

తెలంగాణ గీతం నారాయణపురం : జోన్ పిల్లల మానసిక ఎదుగుదలకు, సృజనాత్మక కళల అభివృద్ధికి ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్ లు ఎంతో ఉపయోగకరంగా వుంటాయని విద్యావంతులు అభిప్రాయపడ్డారు.జనగాం గ్రామంలోని గత మూడు సంవత్సరాలుగా %జూూ% ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత ట్యూషన్ సెంటర్ లలో ఆదివారం విద్యార్థుల కోసం ఆర్ట్ క్రాఫ్ట్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు మట్టితో రకరకాల బొమ్మలు తయారు చేశారు. అలాగే కాగితాలను కత్తిరించి జంతువుల బొమ్మలను తయారు చేశారు. తమకు నచ్చిన బొమ్మలను ఎంతో ఉత్సాహంగా తయారు చేసిన విద్యార్థులు, ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ క్రాఫ్ట్ ట్రైనర్ జైన్, ఉపాధ్యాయులు రాధ, జ్యోతి, స్వప్న, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ అరాచకానికి ముందస్తు..

తెలంగాణగీతం భువనగిరి లో జరిగిన టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులు అరెస్టు చేయకుండా బిఆర్ఎస్ ధర్నాకు పిలుపునిచ్చిందని కాంగ్రెస్ అరాచకానికి ముందస్తు ఈ రోజు ఉదయం నాగోల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమకారులు మరియు సీనియర్ నాయకులను హౌస్ అరెస్టు చేసిన నాగోల్ పోలీసులు...